# ప్రయోజకులు

*** రచన: శ్రీహరి ***

"తమర్ది?"...అన్నాడు, పక్షేడు నక్శ్యాము బుర్ర ముక్కులోకి దట్టిస్తూ బిళ్లగోచి పంచె, ఖద్దరు లాల్చీలో ఉన్న ఆసామి.

"బెల్లంపల్లి"; అని సమాధాన మిచ్చాడు; ప్రక్కనే కూర్చోని, బోడ్డుకిందకు పంచె తీసుకొని తామర గోక్కుంటూన్న రెండో ఆసామి.

"ఆఁ. అలాగా, ఇంతసేపు చెప్పారు కారు", అంటూ సంభాషణ కదిపాడు ఖద్దరు లాల్చీ.

"తమ దేవూరండి, బాబుగారు".

"నాదా, ఒక వూరేమిటి; అన్ని వూళ్లు నావే. అయినా ఏదో వూరు 'నాది' అని చెప్పుకోవాలి గనుక చెప్తున్నాను. హైదరాబాదు.

"మరి ఇహనేం! మనం కాన దగ్గరవాళ్లమండి బాబుగారు".

"కాదుటోయ్ మరి. వ్యాపారంమీద వచ్చావనుకుంటా, ఇంతదూరము. రంగులా బట్టలా, లారీలా వ్యాపారము చేసేది"?

"బట్టల వ్యాపారం; కిరాశినా వ్యాపారం కూడా చేస్తానండి. తమరు సర్వీసులోంచి రిటైరు అయి ఉంటారనుకుంటా."

"ఊహుఁ. నేనూ కమీషను వ్యాపారం చేసే వాణ్ణి."

"అదేమిటండి! బ్రాహ్మలు వ్యాపారం చేయటం చాలా అరుదు కనుక అడిగాను బాబు."

"అవును. ఆమాట వాస్తవమే. కాని: చూసావు-వ్యాపారంలో ఉన్న కిట్టుబాటు సర్వీసులో ఎలా వుంటుంది. సర్వీసులో ఉండి బ్రతికినన్నాళ్ళు సంపాదించే డబ్బు బిజినెస్‌లో రెండేళ్లలో నూ కచ్చు. వచ్చే జీతం రాళ్ళతో పోషణ జరుపుతావా? చదువులు చప్పిస్తావా? పెళ్లిళ్ళే చేస్తావా? క్రియకి ఒక్క చిల్లిగవ్వ మిగలదు. మా బ్రాహ్మలకి నౌకరీ గిరి చెయ్యాలనే Sense పోవాలి.

"అంతే సుమండి. మనపేరు?..."

"పేరులో ఏముందోయ్. వెంకట శివుడు. వూళ్లో అంతా చిట్టిబాబుగారు అని పిలుస్తారు."

"ఈ పేరు మావూళ్లోయీమధ్య కానవోళ్లం బట విన్నట్టు తోస్తూంది బాబు."

విని వుంటావు. షష్టిపూర్తి గురించి వినలే".

"బాగా జ్ఞాపకం చేసారు. మీకేనాండి షష్టిపూర్తి జరుగత".

"ఆఁ. మరే. నా అన్నకొడుకులు, మేనల్లులు, ఎంత చెప్పినా వినిపించుకోకుండా రెండువేలు కర్చుపెట్టి మహోత్సవము జరిపించారు. పెద్ద పెళ్లిలా జరిగింది. వెయ్యిమంది బీదవాళ్ళకి అన్న సంతర్పణ చేశాము, రెండువందలమందికి దుప్పట్లు పంచిపెట్టాము. మురముండనుంచి, గుంటూరునించి రెండు భోగంమేళాలు వచ్చాయి. గోల్కొండ పత్రికలో నా ఫోటో వేసి క్లుప్తంగా నా జీవితం గురించి రాశారు చూడలా. గోల్కొండ పత్రిక తెప్పించవనుకుంటా".

"అసలు ఏ పత్రికా తెప్పించను సార్. నా కొట్టుమీదికి మీబోటివాళ్ళు ఎంతోమంది వస్తూంటూరా, వాళ్ళదగ్గర పుచ్చుకొని గబగబ తిప్పేస్తూంటా. అయితే మేళతాళాలతోటి గుమ్మగా జరిగించారన్నమాట, (కళ్ళలో వెధవ సంతోషం తెలిబుస్తూ).

"అహఁ. ఏం, షావుకారు, నీకేమన్నా... ఒకళ్లిద్దరు కాతా ఉన్నారా ఏమిటి? భోగం మేళాల గురించి రెట్టిస్తున్నావు".

"ఏమిటండి బాబుగారు, మీరుకూడా అలా మాట్లాడుతారు. మా వంశంలో, ఎక్కడా కలికానికన్నా లేదండి. మా ధైర్యం మీకు తెలుసు కదా. కోమటోళ్లం. మనసు వీపుమీద చరిచింది-'వెధవ! నువ్వు ప్రతి ఏడూ పనికట్టుకోని శ్రీరామనవమికి రాజమండ్రి వెళ్ళి అక్కడ ఎన్ని భోగం మేళాలు వస్తే, అన్నిట్లోను ముందు కూర్చోని లెంపకాయలు తింటంలేదా," అని. 'నా మర్యాద కాపాడమ్మా తల్లి' అంటూ మనసుని మందలించాడు-తామర.

◆ ◆ ◆

"బాబుగారూ, మీరు వ్యాపారంలో కానా గడించారనుకుంటా".

"ఆఁ. ఏం గడింపో. వ్యాపారంలోను బాగా వచ్చింది. పైన నేను తర్చు రేసెస్ అడుగుతుంటా. దాంట్లోను బాగా వచ్చింది. మళ్ళీ అంతాపోయింది కూడ. ఇప్పుడు వయసు మళ్లి పోయిందా, అయినా ఉత్సాహము చావక ఇక్కడకు సీజను కనుక వచ్చా ప్రతి సీజనుకు గిండీ, పూనా, పోతూంటా. చెప్తే నమ్మవు కానీ షావుకారూ, నాలు ఏళ్ళ క్రితం. నాకు Golden Fown తెచ్చింది, అదృ

# ప్రజల వాడకపు వస్తువుల (పంపిణీపై) కంట్రోలు ఉత్తరువుకింద
## షెడ్యూలు చెయ్యబడిన వస్తువులు ఇవి

ఈ ఉత్తరువుకింద, తమకు ఏవస్తువులు రానున్నవో, ప్రజల వాడకపు వస్తువులు ఏవివచ్చినవో దిగుమతి వ్యాపార వర్తకులు సివిల్ సప్లయిల కంట్రోలరు జనరలుకు తెలియపరచాలి. వాటి పంపిణీగురించి ఆయనవద్దనుంచి సలహాలు వచ్చేవరకు వర్తకులు వాటిని అమ్మకూడదు. (21 రోజులలోపుగా సలహాలు రానియెడల అమ్మకోవచ్చును.) స్థానికంగా తయారుచెయ్యబడే వస్తువులకుకూడా ఇది వర్తిస్తుంది. ఇది వర్తించే వస్తువులలో కొన్నింటి పట్టిక యిది:—



1 సాదా పెన్సిళ్లు.
2 పలక పుల్లలు.
3 టాయిలెట్ సామానులు.
4 బూట్, తోలు, పాలిష్‌లు.
5 సాదా కలములు.
6 ఫౌంటెన్ పెన్నులు, వాటి విడిభాగములు.
7 స్వచ్ఛమైన, కృత్రిమమైన, సిల్కు దారములు.
8 స్వచ్ఛమైన, కృత్రిమమైన, సిల్కు బట్టలు.
9 లేసులు అల్లుకొనే ఊలు.
10 ఊలు బట్టలు.
11 గొడుగులు, వాటి విడిభాగములు.
12 ఎనామెలు పూసిన ఇనుప సామగ్రి.
13 కిరసనాయిలు లాంతర్లు.
14 రేజర్లు, రేజరు బ్లేడులు.
15 కట్లరీ. (చెంచాలు, ఫోర్కులు, మొదలైనవి)
16 టైపురైటరు రిబ్బనులు.
17 రేడియో పెట్టెలు, వాటి విడి భాగములు, రేడియో బల్బులు.
18 సైకిళ్లు, సైకిలు భాగాలు, [illegible].
19 ఫొటోగ్రాఫ్ [illegible], ఫొటో ప్రింటింగు పేపర్లు.
20 గడియారాలు, రిస్టువాచీలు, వాటి భాగాలు.
21 తుపాకి తూటాలు.
22 కప్పులు, సాసర్లు, పింగాణీ ప్లేట్లు మొదలైనవి.
23 కళ్ళద్దాల ఫ్రేములు.

ఈ పట్టికలో ఇంకా ఇతర వస్తువులు చేర్చబడవచ్చు. ప్రభుత్వ ప్రకటనలకోసం ఎదురుచూస్తూ వుండండి. ధరల కంట్రోలు పాలించేటట్లు ఈ ఉత్తరువు సహాయపడుతుంది. ఎందుకంటే, పంపిణీపై కంట్రోలులేనిదే ధరల కంట్రోలు పూర్తిగా అమలుజరపడం [illegible].

**సరియైన పంపిణీ కొరత తీరుస్తుంది**

**HOARDING & PROFITEERING**
**HPPO**
**PREVENTION ORDINANCE**

ఇండస్ట్రీస్ అండ్ సివిల్ సప్లయిస్,
న్యూ ఢిల్లీ, శాఖవారి ప్రకటన

AAA 3327 TG

ష్టమూ. ఒక్కరోజు 50 వేలు వచ్చాయి. ఆ తరువాత, Dancing Lilly తెచ్చిందీ 80 వేలు. Flying Queen మీద ఓసారి బాగా ఆడాను. అందో బాగా పోయింది. ఏమయితేనేం. జీవితం సుఖంగా గడిచింది. నాకేమీ వ్యసనాలు లేవు పొడుం తప్ప. దానధర్మాలు చేసా, బంధువుల పిల్లలకి చదువులు చెప్పించా. ఉద్యోగాలు వేయించా. ఎన్నో ఉపకారాలు ఎంతోమందికి చేసా. కాని; గమ్మత్తు చూశావూ, ఇప్పుడు నే నెవర్కి పనికి రాను. చెడ్డవాణ్ణయి పోయా. "అంతా తమ స్వప్రయోజకత్వమే" అని విర్రవీగుతారు నావాళ్లు. నాదగ్గర యిప్పుడు అట్టే ఏమీలేదు. ఉన్నన్నాళ్లు నాకు, మా యింటిదాన్కి ఏలోటూ ఉండదు. వూళ్ళో అంతా నాదగ్గర రెండు 'ల' కారాలన్నా ఉండకపోవు అని అంటారు. మంచి పేరు రావడం ఎంత గొప్పమాట. కాస్త నశ్యం పీలుస్తావా?"

"నాకు పొడుము అలవాటు లేదండి".

"అయితే పొగాకు ఏరూపులో అలవాటు పడింది నీకు".

"చుట్టలు కాలుస్తాను. చీరాలనుంచి ప్రతినెలా వస్తుందండి. ఆ పొగాకు కమ్మగా వుంటుందండి! దాని మజా చెప్తే ఏముంది..."

"ఈ యుద్ధం వచ్చాక నువ్వేమన్నా జాగ్రత్త పడ్డావా?"

"ఫరవాలేదండి. కాస్తో గొప్పో మేలుకున్నానండి".

కానీ; ఏమీ ఎక్కువగా పండలేదు బాబు. పంచదార, కిరసనాయిలు, నెయ్యి బాగా తెచ్చాయి పంతులుగారు. స్టాండర్డుక్లాత్‌లో దెబ్బ తీసింది. ఎక్కువ క్లాత్ తియ్యలేను. తెచ్చిందంతా మసి అయిపోయిందండి.

మద్రాసులో నాబావమరిది తిన్నాడండి. స్టాండర్డు క్లాత్‌లో 80 వేలు పొయ్యాయి. అంతా ఇదే కొంటారు' అంటూ తీసాడు. ఇప్పుడంతా ఎలకలు కొట్టేస్తున్నాయి. నేను బాగా నేసేవాణ్ణే, కాని; మావాడికి పట్టే అవస్థ మాచాయగా తెలిసి లెంపల వాయించుకున్నాను. ఎంతవచ్చినా పోలీసులకు, యినస్పెక్టర్లకి చాలా అయింది. నేతిలో నేను జైలుకు వెళ్ళవలసిందేనండి. కాని; చెయ్యెత్తి దండం పెట్టచ్చండి ఆ కర్నలు దొరకి! 5 వేలు తీసుకుంటే పోనీగానీండి. కేసు తప్పించేసాడు".

"అయితే, అంత డోకా లేదు".

"ఊహుఁ. నా పెళ్లానికి డైమండ్ నెక్లెస్ చేయించాను మంచి ముత్యాలహారము కొన్నాను. ఏదో బాగానేవుంది కొన్నాళ్ళవరకు కళ్లు మూసుకోవచ్చు".

"పూర్తిగా మటుకు మూసుకోకు. యుద్ధం అయిపోవచ్చిందా, మళ్ళీ దొంగతనాలు జోరుగా మొదలు పెడ్తాయి".

"పెద్దలు, పంతులుగారు, అనుభవమున్నవాళ్లు. ఏదైనా మెళకువలు సలహా ఇస్తే సంతోషిస్తానండి".

"సలహాకేవుందోయ్. ఈ యుద్ధంలో నేర్చుకున్న పాఠాలు ఏమీ మర్చిపోకు. ఇంకో యుద్ధం మళ్ళీ జరుగుతుందిగదా! (1964). అప్పుడూ అన్ని పరిస్థితులు యిలాగే, ఇంతకంటె ఎక్కువ చెయ్యడం. (దుడ్డు) నేర్పు నీ కొడుకులకి. ఒక్కటి మటుకు ఎప్పుడూ మరవకు.—'అన్యాయంగా మటుకు డబ్బు సంపాదించను. ఇంకోళ్లని మోసం చెయ్యను' అని పద్ధతిగా పెట్టుకుంటే ఏమీ టోకరావుండదు. ఆపైన సాయిబాబాయే వున్నాడు. నిన్ను చాలాసేపు బాతాఖానీలోదింపా. నీకేమైన అవసరమైన పనున్నాయేమో!".

"ఏమీ లేవండి. ఓసారి 'అలా' మార్కెటు దగ్గరకు వెళ్లొస్తానండి. మళ్లీ సాయంత్రం కలుసుకుంటానండి".

"నేనూ లేస్తా. నాల్గు అవచ్చిందా. ఓసారి మహాలక్ష్మికి పోయివస్తా".

"వెళ్లి మహాలక్ష్మిని తెచ్చుకురాండి బాబుగారు".

"ఏం మహాలక్ష్మో".